www.quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 156 | సోమవారం, ఫిబ్రవరి 26 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక

## విచారణకు

# హాజరుకాలేను



## : సీబీఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ, ఏం చెప్పారంటే?

**హైదరాబాద్ క్విక్ టుడే :**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఇటీవలే సీబీఐ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. వాటిపై స్పందించిన కవిత ఆదివారం సీబీఐ అధికారులకు లేఖ రాశారు. ఫిబ్రవరి 26న విచారణకు హాజరు కాలేనని లేఖలో స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా సీబీఐ నోటీసులు జారీ వల్ల అనేక ప్రశ్నలకు తావిస్తోందని కవిత తెలిపారు.ఎన్నికల ప్రచార బాధ్యతలు ఉన్నందున విచారణకు రావడం అవరోధంగా ఉందని కవిత తెలిపారు. ఈ మేరకు సోమవారం(ఫిబ్రవరి 26) విచారణకు హాజరుకాలేనని సీబీఐకి కవిత లేఖ రాశారు. సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద జారీ చేసిన నోటీసులను రద్దు చేయాలని లేదా ఉపసంహరించుకోవాలని సీబీఐకి రాసిన లేఖలో కవిత కోరారు.అయితే, ఒకవేళ తన నుంచి సీబీఐకి ఏవైనా ప్రశ్నలకు సమాధానం, సమాచారం కావాలనుకుంటే వర్చువల్ పద్ధతిలో హాజరవ్వడానికి అందుబాటులో ఉంటానని కవిత పేర్కొన్నారు.
ముందే నిర్ణయించిన కార్యక్రమాలు ఉన్న రీత్యా ఫిబ్రవరి 26న విచారణకు హాజరుకావడం సాధ్యం కాదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. సీఆర్పీసీ సెక్షన్41ఏ కింద నోటీసులు ఇవ్వడం సబబు కాదన్నారు. 2022 డిసెంబరులో ఇదే తరహా నోటీసును సెక్షన్160 కింద ఇచ్చారని గుర్తు చేశారు. గతంలో జారీ చేసిన సెక్షన్160 నోటీసుకు ప్రస్తుత సెక్షన్41ఏ నోటీసు పూర్తి విరుద్ధంగా ఉందని సీబీఐకి రాసిన లేఖలో కవిత పేర్కొన్నారు. సెక్షన్41ఏ కింద ఎందుకు, ఏ పరిస్థితుల్లో నోటీసులు ఇచ్చారో స్పష్టత లేదని, నోటీసు జారీ చేసిన సందర్భం కూడా ఆలోచింపంజేస్తోందన్నారు.సీబీఐ చేస్తున్న ఆరోపణల్లో తన పాత్ర లేదని, పైగా కేసు కోర్టులో పెండింగ్?లో ఉందని కవిత గుర్తు చేశారు. ఈడీ నోటీసులు జారీ చేయగా సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ఆ కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండగా తనను విచారణకు పిలవబోమని అదనపు సొలిసిటర్‌జనరల్‌సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చారని లేఖలో కవిత ప్రస్తావించారు. సుప్రీంకోర్టులో హామీ సీబీఐకి కూడా వర్తిస్తుందని కవిత టతలిపారు. గతంలోనూ సీబీఐ బృందం హైదరాబాద్?లోని తన నివాసానికి వచ్చినప్పుడు విచారణకు సహకరించానని వివరణ ఇచ్చారు.

## రాష్ట్రంలో రెండు రోజులపాటు

# వర్ష సూచన



**హైదరాబాద్ క్విక్ టుడే :** ఇరవై రోజులుగా ఎండ వేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు వాతావరణశాఖ తీపి కబురు చెప్పింది. అదే సమయంలో పాతాళానికి పడిపోయిన భూ గర్భజలాలతో పలు చోట్ల వరి పంటకు నీటి కొరత ఏర్పడింది. ఈ తరుణంలో రానున్న రెండు రోజులపాటు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రంలో తీపి కబురు చెప్పింది. రాష్ట్రంలో సోమవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.ఆదిలాబాద్, కొమరంభీం ఆసీఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లలకు ఎల్లో అలెటర్ట్‌ను జారీ చేసింది. అదేవిధంగా మంగళవారం కూడా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. బుధవారం నుంచి తరిగి రాష్ట్ర వ్యాప్తంగా పొడివాతావరణం నెలకొంటుందని తెలిపింది.

## లాస్యనందిత మృతితో

# విస్మయానికి గురయ్యా

### కుటుంబానికి అండగా ఉంటాం - కేటీఆర్



**హైదరాబాద్ క్విక్ టుడే :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. ఆదివారం ఉదయం స్వయంగా లాస్య ఇంటికి వెళ్లి కుటుంసభ్యులకు ధైర్యం చెప్పారు. లాస్య నందిత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రమాదంకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోయిన విషయం తెలుసుకొని విస్మయానికి గురైనట్లు కేటీఆర్ చెప్పారు. నేను విదేశాల్లో ఉండటం వల్ల రాలేక పోయానని అన్నారు. లాస్య నందితను గత పదిరోజులుగా అనేక ప్రమాదాల వెంటాడాయని, గతేడాది సాయన్న చనిపోవటం, ఇప్పుడు లాస్య నందిత మృతితో కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణుల్లో తీరనిశోకాన్ని నింపిందన్నారు.


## నేడు వికారాబాద్ రైల్వే స్టేషన్

# అభివృద్ధి మోదీ శంకుస్థాపన

**వికారాబాద్, ఫిబ్రవరి 25 :** అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి పథకంలో భాగంగా ఈ నెల 26న దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లలో అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎంపిక చేసిన 15 రైల్వే స్టేషన్లో ఈ కార్యక్రమంలో ప్రారంభించనున్నారు. వికారాబాద్ జంక్షన్ ను సైతం ఇందులో భాగంగా ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు 24.35 కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని ప్రారంభిస్తారు. దీనిలో భాగంగా ఏపీలో 34, తెలంగాణలో 15 రైల్వేస్టేషన్లను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. వీటి కోసం రూ.843.54 కోట్లను కేటాయించారు.

## తెలంగాణ మీడియా అకాడమీ

# చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ క్విక్ టుడే :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.. దశలవారీగా వివిధ కార్పొరేషన్లు, అకాడమీలకు ఛైర్మన్లను నియమిస్తోంది. ఇటీవలే రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ జీ చిన్నారెడ్డిని నియమించింది. శనివారమే ఉత్తర్వులు జారీచేసింది. తాజాగా మరో కీలక నియామకాన్ని చేపట్టింది. తెలంగాణ మీడియా అకాడమీకి కొత్త ఛైర్మన్‌ను ప్రకటించింది. సీనియర్ జర్నలిస్ట్ కే శ్రీనివాస్ రెడ్డి.. మీడియా అకాడమీ ఛైర్మన్‌గా అపాయింట్ అయ్యారు. ఈ మేరకు సాధారణ పరిపాలన మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. రెండు సంవత్సరాల పాటు శ్రీనివాస్ రెడ్డి ఈ హోదాలో కొనసాగుతారు. ఇదివరకు తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ అల్లం నారాయణ పని చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి మొన్నటి వరకు ఆయనే ఆ స్థానంలో కొనసాగారు. అప్పటి భారత్ రాష్ట్ర సమితి ప్రభుత్వం.. ఆయనను అకాడమీ ఛైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.



# మార్చిలోనే ఎన్నికల షెడ్యూల్?

### -సార్వత్రిక ఎన్నికలపై ప్రధాని ప్రకటన

**హైదరాబాద్ క్విక్ టుడే :** దేశంలో సార్వత్రిక ఎన్నికల వాతావరణం నెలకొంది. మార్చి రెండో వారంలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయి. మే చివరి వారం నాటికి కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ పరిణామాల మధ్య పొత్తుల వ్యవహారాలు ఒక్కటొక్కటిగా తేలుతున్నాయి. ఈ ఎన్నికలను ప్రతిష్మాత్మంగా తీసుకుంటోన్నాయి అన్ని పార్టీలు. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ఎన్డీఏ.. ఈ సారి గద్దెనెక్కడానికి ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. దీనికి అనుగుణంగా వ్యూహ, ప్రతివ్యూహాలను రూపొందించుకుంటోన్నాయి. ఈ పరిస్థితుల మధ్య ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. తన నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్‌లో ప్రసంగించారు. ఇది 110వ ఎపిసోడ్. ప్రతి నెలా చివరి ఆదివారం ఉదయం 11 గంటలకు రేడియోలో ఈ ప్రీ రికార్డెడ్ కార్యక్రమం ప్రసారమౌతూ వచ్చింది. ఇప్పుడు దానికి బ్రేక్ పడింది. నేడు మోదీ చేసిన ప్రసంగం చివరిది. ప్రధానిగా మోదీ రెండో టర్మ్‌లో ఇదే చివరి ప్రసంగం కావడంతో మన్ కీ బాత్‌కు ప్రాధాన్యత ఏర్పడింది.2014లో తొలిసారిగా ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఈ కార్యక్రమానికి చేపట్టారు. 2019లో రెండోసారి కూడా ఆయనే ప్రధానిగా బాధ్యతలను స్వీకరించిన తరువాత దీన్ని కొనసాగించారు. తన చివరి మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ.. కీలక ప్రకటన చేశారు.

# ఆరుగురు ఖరారు

### -తెలంగాణలో ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ



**హైదరాబాద్ క్విక్ టుడే :** వచ్చే పార్లమెం ట్ ఎన్నికల్లో తెలంగాణలో అత్యధిక స్థానాలు దక్కించుకు నేందుకు ఇప్పటికే కసరత్తులు ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ.. తాజాగా పలువురు అభ్యర్థులను ఖరారు చేసింది. గత సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన నాలుగు స్థానాల్లో మూడు సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. సికింద్రాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీగా ఉన్న కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పోటీ చేయనున్నారు. ఇక కరీంనగర్ నుంచి సిట్టింగ్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అరవింద్ పోటీ చేయనున్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా



**భద్రాద్రి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమస్యలపై ఫిర్యాదులు అందజేసేవారు ప్రజలు ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్‌కు రావాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందచేయాలని కలెక్టర్ సూచించారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు అఖిల బ్రాహ్మణ వికాస సమితి నివాళి



**హైదరాబాద్, క్విక్ టుడే :** అఖిల బ్రాహ్మణ వికాస సమితి, బోడుప్పల్ వారి ఆధ్వర్యంలో బ్రాహ్మణ భవన్ లో మాజీ ప్రధాని కీ.శే. పి.వి. నరసింహారావు గారికి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించిన సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ శ్రీమతి సురభి వాణీదేవి, మాజీ మంత్రి శ్రీవేణుగోపాలాచారి, కార్పొరేటర్ శ్రీ భూక్య సుమన్ గారు, శ్రీ %ూ.ఎ%. ప్రభాకర్ రావు, శ్రీ సుభాష్ గారు, డాక్టర్.సుధాకిరణ్, జగన్మోహన్ శర్మ పాల్గొని ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో అఖిల బ్రాహ్మణ వికాస సమితి అధ్యక్షులు శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ నందకుమార్ జోషి గారు, బ్రాహ్మణ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా బూర నరసయ్య గౌడ్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 25 .(క్విక్ టుడే ) :** భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ ను అభ్యర్థిని ప్రకటించారు. తెలంగాణలో ఆరుగురు అభ్యర్థులను బిజెపి పార్టీ ప్రకటించింది. సికింద్రాబాద్ కిషన్ రెడ్డి, కరీంనగర్ బండి సంజయ్, భువనగిరి బూర నరసయ్య గౌడ్, చేవెళ్ల కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నిజామాబాద్ ఆర్వింద్, ఖమ్మం డాక్టర్ వెంకటేశ్వరరావు లను పార్టీ అధిష్టానం ప్రకటించింది ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భువనగిరి పార్లమెంట్ పార్టీ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ అధిష్టానం ప్రకటించింది నల్లగొండ పార్లమెంటు నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులుగా నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షులు నాగం హర్షిత్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జి బిజెపి మున్సిపల్ లో లీడర్ బండారు ప్రసాద్ పోటీ పడుతున్నారు. ఏదిఏమైనాప్పటికీ బండా ప్రసాద్ భారతీయ జనతా పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జిల్లా పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన నాగమణి కాలంలోనే జిల్లా పార్టీ అధ్యక్షుడుగా పార్టీ అవకాశం కల్పించింది. తద్వారా నాగుమర్శిత్ రెడ్డికి పార్లమెంట్ అభ్యర్థిగా ఇచ్చే అవకాశాలు లేవు. విద్యార్థి సంఘం నుండి పార్టీలో పని చేస్తూ పార్టీలో సీనియర్ గా ఉన్నటువంటి బండారు ప్రసాద్ కి పార్లమెంట్ టికెట్ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

### ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## నేడు మెగా జాబ్ మేళా

### ఎంజీ యూనివర్సిటీలో ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండజిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (క్విక్ టుడే) :** మహాత్మాగాంధీ యూనివర్సిటీలో సోమవారం కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టాస్క్, తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించనున్నారు. జాబ్ మేళాకు వేలాదిమంది యువతి, యువకులు హాజరుకానున్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

# రేషన్ బియ్యం తరలిస్తున్న నలుగురు అరెస్ట్

### జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు చేస్తున్న పోలీసులు

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**నల్లగొండ జిల్లాప్రతినిధి, ఫిబ్రవరి 25 (క్విక్ టుడే ) :** ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని జిల్లా ఎస్పీ చందన దీప్తి ఆదివారం హెచ్చరించారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి ఆదేశాల మేరకు నమ్మదగిన, మేరకు నల్గొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం నకేరేకల్ మరియు తిప్పర్థి పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సమన్వయంతో తాటికల్ గ్రామంలో గల సురారపు పిచ్చయ్య తండ్రి లచ్చయ్య ఇంట్లో అక్రమ నిల్వ ఉంచిన 22 బస్తాలలో 10 కింటాల్ పిడిఎస్ బియ్యం మరియు తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గల మామిడాల స్టేజ్ వద్ద నుండి బోలోరో వెహికిల్ ద్వార అక్రమ రవాణా చేస్తున్న మొగిలి ఉపేందర్ తండ్రి మైసయ్య,మొగిలి నాగరాజు తండ్రి చద్రయ్య,సాయి కుమార్ తండ్రి వెంకన్న ల నుండి 50 బస్తలలో 25 కింటాల్ల పీడీఎస్ బియ్యం బొలోరో వెహికిల్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి చందన దీప్తి మాట్లాడుతూ

మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలైన గంజా,జూదం బెట్టింగ్,అక్రమ పీడీఎస్ రైస్ రవాణా, లాంటి వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు. పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పక్కదారి పట్టించిన, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ లాంటి నేరాలు అలవాటుగా చేస్తున్న వారి పై %ూణ% ఆక్ట్ చట్టం నమోదు చేస్తామని అన్నారు.అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడం కోసం నిరంతరం స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తమని అన్నారు.

# ప్రతి ఆదివారం ఫుట్‌బాల్ లీగ్స్ నిర్వహణ

### స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్ బొమ్మపాల గిరిబాబు






**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 25 (క్విక్ టుడే) :** మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియంలో చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఫుట్బాల్ లీగ్స్ పోటీలను ప్రతి ఆదివారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహిస్తున్నామని, స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్ బొమ్మపాల గిరిబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడల అధికారి మక్బూల్ మహమ్మద్ పాల్గొని కిక్ ఆఫ్ తో లీగ్ పోటీల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బొమ్మపాల గిరిబాబు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో 8 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఫుట్బాల్ లీగ్స్ నిర్వహిస్తున్నామని త్వరలోనే యువతి యువకులకు కూడా ఫుట్బాల్ లీగ్ పోటీలు నిర్వహించడానికి ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేస్తూ, క్లబ్ హెడ్ కోచ్ మద్ది కరుణాకర్ వద్ద లీగ్ పోటీల్లో పాల్గొనదలచిన ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన క్రీడాకారుల పేర్లు రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు. ముఖ్యఅతిథి జిల్లా క్రీడల అధికారి మక్బూల్ మహమ్మద్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో గత 3 సంవత్సరముల నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు ఎంతోమంది తయారవుతున్నారని ఇది నిరంతర సాధన ద్వారానే సాధ్యమవుతుందని తెలియజేస్తూ, లీగ్ పోటీల్లో క్రీడాకారులు నిరంతరం పాల్గొనడం ద్వారా వారిలో స్కిల్స్ డెవలప్మెంట్, మ్యాచ్ ఎక్స్పీరియన్స్ పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం నానో క్రాప్ కేర్ ఏరియా డిస్ట్రిబ్యూటర్ బూతుకూరి రాంప్రసాద్ రెడ్డి క్రీడాకారులకు అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యావర్, మధు, మురళి, వెంకట సాయి, యశ్వంత్, యతిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీ యూనివర్సిటీలో జాబ్ మేళా ఏర్పాట్ల పరిశీలన

**నల్లగొండ టౌన్ ఫిబ్రవరి 25 (క్విక్ టుడే) :** ఎంజి యూనివర్సిటీలో సోమవారం కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోనిర్వహించే మెగా జాబ్ మేళా ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంజి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ గోపాల్ రెడ్డి, రిజిస్టార్ అల్వాల రవి,ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రశాంతి, మున్సిపల్ కమిషనర్,వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్ గా శ్రీనివాసు రెడ్డి నియామకం పట్ల హర్షం





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (క్విక్ టుడే) :** తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఐజేయు అధ్యక్షులు కె .శ్రీనివాస్ రెడ్డిని. నియమించడం పట్ల టీయూడబ్ల్యూజే నల్లగొండ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసారు . టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు దొటి శ్రీనివాస్ లు ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టు అయిన శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు ఎంతగానో మేలు చేకూరనుందని అన్నారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలను శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులతో పాటు ఇల్లు, ఇళ్ల స్థలాలపై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులకు సముచితమైన న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఇటీవల మేడారంలో పర్యటన సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నూతనంగా నియమించబడ్డ శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందినవాడు కావడం జిల్లా జర్నలిస్టులకు ఎంతగానో గర్వకారణం అన్నారు.

## జెకెఏ షోటోకాన్ నల్లగొండ జిల్లా కమిటీ ఎన్నిక

### అధ్యక్ష, కార్యదర్శిగా కల్లూరి నగేష్, సోములు ఎన్నిక



**నల్లగొండ జిల్లాప్రతినిధి. ఫిబ్రవరి 25.(క్విక్ టుడే) :** స్థానిక నల్గొండ బస్టాండ్ రోడ్లో గల ఎం.వీ.ఎన్ భవన్లో నల్గొండ జెకెఏ షోటోకాన్ కరాటే అసోసియేషన్ మీటింగ్ నిర్వహించారు.ఈ మీటింగ్ లో నూతనంగా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ మీటింగ్ లో నల్గొండ డిస్టిక్ నుంచి 30 మంది సీనియర్ మాస్టర్లు పాల్గొనడం జరిగింది. అసోసియేషన్ చైర్మన్గా నర్సిరెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది . ప్రెసిడెంట్గా కల్లూరి నగేష్, ని జనరల్ సెక్రటరీగా అంతటి సొమ్ములు,ని ట్రెజరర్గా ఉంగరాల శ్రీధర్ సాగర్, ని టెక్నికల్ డైరెక్టర్గా నాగార్జున ని,ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా వైస్ ప్రెసిడెంట్గా వంశీ యాదవ్, నిఖిల్, శ్రీను, విజయ్ లను ఎన్నుకోవడం జరిగింది జాయింట్ సెక్రెటరీగా పళ్ళ పవన్ , సురేష్, కృష్ణ, ఆర్గనైజర్ సెక్రెటరీగా మధు, విష్ణు, ఐలయ్య, లోకేష్, ఇంకా ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం జరిగింది.

## నార్కట్ పల్లి వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేయాలి

**నల్గొండ, ఫిబ్రవరి 25, (క్విక్ టుడే) :**
మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొమ్ము యాదయ్య మహరాజ్ చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి నుండి నార్కట్ పల్లి మండలాని బై-పరికెషన్ చేసి నార్కట్ పల్లి వ్యవసాయ మార్కట్ ఏర్పాటు చేయాలని అక్కినేపల్లి మాజీ ఎంపిటిసి,జిల్లా కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు కొమ్ము యాదయ్య మహరాజ్ ప్రభుత్వాన్ని కోరా రు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తక్కువ గ్రామాలు ఉన్న చిట్యాల నుండి ఎక్కువ గ్రామాలు ఉన్న నార్కట్ పల్లి ని శాస్త్రీయ పద్దతి- లో,రైతులప్రయోజనాలను%ు%సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని బై-ఫరికెస్ న్ చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## మీడియా అకాడమీ ఛైర్మన్ గా శ్రీనివాస రెడ్డి నియామకం పట్ల హర్షం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (క్విక్ టుడే) :** తెలంగాణా ప్రభుత్వం రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ గా కల్మకొలన్ శ్రీనివాస రెడ్డిని నియామకం చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య మహరాజ్ హర్షం వ్యక్తం చేసారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కల్మకొలను శ్రీనివాస రెడ్డికి పత్రిక రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్నదని , అలాగే అతని నేతృత్వంలో మన తెలంగాణా పత్రిక నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇతని హయాంలో జర్నలిస్టులందరికీ పని చేసే ప్రదేశాలలో ఇంట్టి నివాస స్థలాలు ఇవ్వాలని, వారి న్యాయమైన కోరికలు అమలై విధంగా నూతన ఛైర్మన్ కృషి చేయాలని ఆయన అన్నారు.

## పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (క్విక్ టుడే)** : పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య యజమానులను కోరారు. ఆదివారం తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పద్మా నగర్ లోని పవర్లూమ్ యజమానుల సంఘం జిల్లా



అధ్యక్షులు చెరుపల్లి శ్రీనివాస్ కి వినత పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ 2024 మార్చి 31 తో గతంలో చేసుకున్న కూలి రేట్ల ఒప్పంద గడవు ముగుస్తుందని అన్నారు. నూతన రేట్ల పెంపుదల కోసం యజమానులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు అడ్డు, అదుపు లేకుండా పెరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు ఇస్తున్న కూలి రేట్లు ఏమాత్రం సరిపోక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో కూలి రేట్లు పెంచాలని ఒక నోటీసు ఇచ్చామని అయినా యజమానుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆదివారం రెండవ నోటీస్ ఇచ్చామని తెలిపారు. ఇప్పటికైనా యజమానులు కార్మికుల సమస్యలు అర్థం చేసుకొని తక్షణమే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కూలీ రేట్లు, ఇతర సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు పెండెం రాములు, జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి యోగానందం, పద్మ నగర్ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు గంజి నాగరాజు, సూరపల్లి భద్రయ్య ,ఐడిఏ అధ్యక్ష కార్యదర్శులు పెండెం బుచ్చిరాములు, దేవులపల్లి గిరిబాబు, చర్లపల్లి ఏరియా అధ్యక్షులు చిట్టిపోలు వెంకటేశం, నాయకులు ఎల్గం ఆంజనేయులు, నిమ్మనగోటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**జూలూరుపాడు ఫిబ్రవరి,25:** వైరా నియోజకవర్గ శాసనస భ్యులు రాందాస్ నాయక్ స్నానాల లక్ష్మీపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, టిపిసిసి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి గూగులోత్ శ్రీనివాసరావు, జూలూరుపాడు మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్, ఏన్కూర్ యువజన కాంగ్రెస్ నాయకులు పంతగాని నరేష్, శరత్, గోపాల్ నాయక్ మరియు పాల్గొన్నారు.

## సాహిత్య సామ్రాట్ అన్నభావు సాఠే అడుగుజాడల్లో నడుద్దాం

**తానూర్ ఫిబ్రవరి25** వెనుకబడిన దళిత జాతి వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి అన్నభావు సాఠే అని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.ఆదివారం తానూర్ మండలంలోని ఉమ్రీ (కే) గ్రామంలో సామాజిక సంఘ సంస్కర్త, జానపద కవి,కవి, రచయిత అన్న భావు సాఠే విగ్రహాన్ని అన్న భావు సాఠే మనుమడు సచిన్ భావు సాఠేతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ముందుగా గ్రామంలోని ఛత్రపతి శివాజీ మహరాజ్, గౌతమ బుద్ధుని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల చిత్రపటాలకు పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు..అన్న భావు సాఠే దళిత జాతిలో చైతన్యం తీసుకురావడం కోసం అహర్నిశలు కష్టపడి ఎన్నో రచనలు,కవితలు,రాసి సమాజంలో చైతన్యం తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు.వెనుక బడిన వర్గాల్లో నిరక్షరాస్యత,నిస్పృహలతో అంటరాని తనాన్ని పారద్రోలిన మహానియుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహరాజ్,రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ సేవలను గుర్తు చేశారు. మహనీయులందరూ నవ సమాజ నిర్మాణానికి కృషి చేశారని అన్నారు.

## తగ్గేదే లే! చుక్కల్లో చికెన్ ధరలు

**కొత్తగూడెం: ఫిబ్రవరి, 25** చికెన్ ధర చూస్తే కెవ్వు మనాల్సిందే. అంతకంతకూ ధర కొండెక్కుతుంది. చికెన్ రేటు అమాంతం పెరగడం తో మాంసహార ప్రియులు గగ్గోలుపెడుతున్నారు.ఇప్పుడు చికెన్ తినాలంటే ఒక్కసారి పర్సు చూసుకో వాల్సిన పరిస్థితి నెలకొంది. ఓ వైపు బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్, మరోవైపు కోళ్ల సరఫరా తగ్గడంతో ధరలు ఆల్ టైం రికార్డుకు చేరుకున్నాయి.దీంతో చికెన్ ధరలు పెరిగిపోతున్నాయి.
కోడి ధరలు చూసి సామన్యుడు బెంబేలెత్తిపోతున్నాడు. ఒక్కరోజులోనే చికెన్ ధరలు ఆల్ టైం రికార్డుకు చేరుకు న్నాయి.బుధ, గురు వారాల్లో రూ.150 నుంచి 200 ఉన్న కిలో లైవ్ కోడి.. నిన్న, ఈరోజు అమాంతం పెరిగిపోయింది.కోళ్ల సరఫరా తగ్గడంతో వ్యాపారులు ధరలు పెంచేశారు. వినియోగ దారుల అవసరం మేరకు ఉత్పత్తి లేకపోవడంతో కోడి మాంసం ధరలు కొండెక్కి కూర్చున్నాయి. దీంతో మాంసహార ప్రియులు గగ్గోలుపెడుతున్నారు.ప్రస్తుతం స్కిన్ లెస్ చికెన్ కిలో రూ.300పైనే ఉంది. బోన్ లెస్ చికెన్ రికార్డు స్థాయిలో కిలోకు రూ.500 కు పైగా అమ్ముతున్నారు.

## భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా

# కోమటిరెడ్డి చంద్రపవన్ రెడ్డి?

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (క్విక్ టుడే) :**



కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండిపార్లమెంటు టికెట్ ఆశించే వారు ఆ షాపు చాలామంది ఉన్నప్పటికీ ఖచ్చితంగా టికెట్ వచ్చే అవకాశాలు కామరెడ్డి చంద్ర పవన్ రెడ్డికి మెండుగా ఉన్నాయి. భువనగిరి పార్లమెంట్ టికెట్ ఆశించే వారిలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కూతురు, శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి. పటేల్ రమేష్ రెడ్డిలు పోటీ పడుతున్నప్పటికీ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డికి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పార్టీ టికెట్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. కోమటిరెడ్డి చంద్రపవన్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ నాయకులలో ప్రముఖ నాయకులు అయినటువంటి కోమటిరెడ్డి బ్రదర్స్ యొక్క పెద్ద అన్నయ్య రెండవ కుమారుడు కోమటిరెడ్డి చంద్రపవన్ రెడ్డి, విద్యార్థి దశ నుండే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనేవారు. యువజన కాంగ్రెస్ చంద్రపవన్రెడ్డి చురుకుగా పాల్గొనేవారు. కోమటిరెడ్డి వెంకట్రెడ్డి గెలుపుకోసం ఒక సాదరణ కార్యకర్తగా కష్టపడి పనిచేశాడు. స్వతహాగా కాంగ్రెస్ వీరాభిమాని, సోనాయా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, రాహుల్ గాంధీలపై అమితమైన అభిమానంతో రాజకీయంపై మక్కువ ఏర్పడింది. 2010 తెలంగాణ ఉద్యమ సమయంలో కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తన శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసిన సమయంలో తెలంగాణ ఉద్యమంపై మక్కువ ఏర్పడి ఒక యువకుడిగా కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తో పాటు చురుకుగా పాల్గొన్నాడు. 2011లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోరుతూ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నల్లగొండ పట్టణంలో నవంబర్ 1, 2011 నుండి 9 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టిన సమయంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉద్యమ స్ఫూర్తికి ముగ్ధుడై రాజకీయాల్లోకి రావాలని ధృడంగా నిర్ణయించుకున్నాడు. నల్లగొండ పట్టణంలో యువత ఎటువంటి ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో నల్లగొండ యువతకు ఉద్యోగ కలపణ కల్పించాలనే సంకల్పంతో నాడు "పవన్ మోటార్స్" అనే సంస్థను ఏర్పాటు చేసి నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ, భువనగిరి, చౌటుప్పల్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించారు. 2011లో పవన్ మోటార్స్ ను నల్లగొండలో మొదటి బ్రాంచ్ను స్థాపించి పవన్ మోటార్స్ అధినేతగా అంచెలంచెలుగా ఎదిగి, నల్లగొండతో పాటు మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ, భువనగిరి, చౌటుప్పల్, కొండమల్లేపల్లి, శేర్ లింగంపల్లి, లింగంపల్లి, మల్కాజ్గిరి, సఫిల్గూడ, ఇబ్రహీంపట్నంలతో పాటు అనేక బ్రాంచ్లుగా విస్తరింప జేసి అనేక మంది యువతకు ఉపాధి కల్పిస్తున్నాడు.

## అత్యంత వైభవంగా శ్రీ వావిరాల వేణుగోపాల స్వామి కల్యాణం

## పట్టు వస్త్రాలు సమర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (క్విక్ టుడే) :**

నార్కట్పల్లి మండలం గోపులాయపల్లి శ్రీ వావిరాల వేణుగోపాల స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణం దేవాలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం మత్స్య గిరి చార్యులు, వెంకటేశ్వర చార్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు ఆలయ కమిటీ అనువంశిక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరారు . ప్రజలందరూ భక్తి భావం పెంపొందించుకోవాలన్నారు. తద్వారా మానసిక ప్రశాంతత నెలకొంటుందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చేదేవుడిగా శ్రీ వావిరాల వేణుగోపాలస్వామి పేరుగాంచాడన్నారు. ఈ గుడికి వంద సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. తాను చైర్మన్గా ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రజలు భక్తులు ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ సహకారంతో ఈ దేవాలయాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నానని ఇంకా చేయవలసి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పవన్ మోహన్ రెడ్డి, నార్కెట్ పల్లి మాజీ జెడ్పిటిసి, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి సుంకర బోయిన నరసింహ యాదవ్, నకిరేకల్ ఎంపీపీ బాచుపల్లి గంగాధర్ రావు. నార్కట్పల్లి ఎంపీపీ దారా యాదయ్య. మాజీ సర్పంచ్ గుప్పల భద్రాచలం. ప్రజ్ఞాపురం సత్తి బత్తుల ఉషయ్య పాశం శ్రీనివాస్ జ్వాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సెపక్తక్రా చాంపియన్ షిప్ పోటీలు విజయవంతంగా ముగింపు




**నల్గొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, (క్విక్ టుడే) :** నల్గొండ జిల్లా సెపక్తక్రా సంస్థ నిర్వహించిన క్రీడలు విజయవంతంగా ఆదివారం ముగిసాయి. 9వ జూనియర్ %ం% సబ్-జూనియర్ అంతర్-జిల్లా సెపక్తక్రా ఛాంపియన్షిప్, ఫిబ్రవరి 24, 25, తేదీలలో నల్గొండలోని %చీ+% కాలేజ్ గ్రౌండ్స్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. హాజరైన విశిష్ట అతిథులు ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ పెరిక సురేష్, తెలంగాణ సెపక్ తక్రా అసోసియేషన్ కార్యదర్శి ఎస్ ఆర్ ప్రేమ్ రాజ్, నల్లగొండ డి.ఎస్.డి.ఓ. డా.ఎండీ మక్బూల్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ జరీఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. జూనియర్ బాలుర కేటగిరీలో రంగా రెడ్డి: అత్యుత్తమ ప్రదర్శనతో ప్రథమ స్థానం సాధించారు. ఆదిలాబాద్: ప్రశంసనీయమైన నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ద్వితీయ స్థానం సాధించింది. హైదరాబాద్ %ం% నిజామాబాద్: దృఢత్వం మరియు దృఢ సంకల్పాన్ని ప్రదర్శించి సంయుక్తంగా మూడో స్థానాన్ని దక్కించుకుంది. పోటీ తీవ్రంగా ఉంది, రంగారెడ్డి విజయం సాధించి 3 బంగారు పతకాలను సాధించాడు. నిజామాబాద్ 1 స్వర్ణం, 1 రజతం, 1 కాంస్యం సాధించి అసాధారణ ప్రతిభ కనబరిచింది. నల్గొండ అద్భుత ప్రతిభ కనబరిచి 1 రజతం, 1 కాంస్యం సాధించింది. ఆదిలాబాద్ 1 రజతం, 1 కాంస్యంతో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించింది. హైదరాబాద్, వరంగల్ జట్లు చెరో 2 కాంస్య పతకాలను సాధించగా, మహబూబ్ నగర్ 1 రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ ఛాంపియన్షిప్ను అద్భుతంగా విజయవంతం చేయడంలో తిరుగులేని సహకారం అందించిన భాగస్వాములు, స్పాన్సర్లు, అధికారులు మరియు ప్రేక్షకులందరికీ నల్గొండ జిల్లా సెపక్టాక్రా అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్కే బీచ్ లో ఫ్లోటింగ్ బ్రిడ్జిని ప్రారంభించిన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి ఫిబ్రవరి 25:** విశాఖ నగరానికి పర్యాటకులను మరింతగా ఆకట్టుకునేందుకు ప్రభుత్వం అనేక హంగులను కల్పిస్తోంది. విశాఖ సాగర్ తీరంలో ఇప్పటికే పలు రకాల మ్యూజియంలో, వివిధ నిర్మాణాలను చేసింది. తాజాగా ఆర్కే బీచ్ లో సుమారు కోటిన్నర రూపాయల వ్యయంతో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ విధానంలో ఫ్లోటింగ్ బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. దీనిని రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదివారం ప్రారంభించారు. ఈ బ్రిడ్జి విశాఖకు వచ్చే పర్యాటకులకు నూతన అనుభూతిని కలిగించనుంది. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మరింతమంది పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటో%శీ%దని చెప్పారు. విశాఖ నగర పరిధిలో సుమారు 25 కిలోమీటర్ల సాగరతీరం ఉందని దీనికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు చేపట్టారని చెప్పారు. విశాఖ నగరంలో రెండు బీచ్ లను అభివృద్ధి చేస్తున్నామని సుబ్బారెడ్డి తెలియజేశారు. గడచిన రెండున్నర సంవత్సరాలలో విశాఖలో పర్యాటకల సంఖ్య పెరిగిందని, దీనివలన ఈ ప్రాంతంలో పలువురికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా లభిస్తున్నాయని ఆయన తెలియజేశారు. కైలాసగిరిపై అదనపు హంగులు కల్పిస్తున్నామని, పరిపాలన రాజధాని కాబోతున్న విశాఖకు ఈ పర్యాటక ప్రదేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతున్నాయని ఆయన చెప్పారు. మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. పర్యాటక రంగానికి విశాఖ బీచ్ ఒక మణిహారంగా నిలిచిందని అన్నారు. వివిధ దేశాలు, ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు పర్యాటకపరంగా కొత్త అందాలను చూపించాలన్న లక్ష్యంతో ఈ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. గడిచిన నాలుగైదు సంవత్సరాలలో బీచ్ క్లీనింగ్ లో మూడవ స్థానంలో నిలిచామని, రిచెస్ట్ సిటీలలో విశాఖ నగరం దేశంలోనే 10స్థానంలో ఉందని, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ బీచ్ గా గుర్తింపు పొందడంతో ఈ ప్రాంతానికి పర్యాటక సంఖ్య పెరిగిందని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. అలాగే కైలాసగిరి మీద సైన్స్ మ్యూజియం త్వరలోనే పర్యాటకులకు అందుబాటులోకి రానున్నదని ఆయన చెప్పారు.

# ఎస్. ఎస్. సి. మిత్ర బృందం తరుపున మిత్రుడు మహేష్ కి జన్మదిన వేడుకలు....!!!

**మహబూబాబాద్ ఫిబ్రవరి, 25 :**
మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారంలో లోని రాజీవ్ సెంటర్ కారూపోతుల మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. 2002-2003 ఎస్. ఎస్. సి. మిత్రబృందం వారి అధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్ పంచడం జరిగింది. కారుపోతు ఉప్పలయ్య, విజయ లకు ఇద్దరు కుమారులు అందులో పెద్ద కుమారుడు,మహేష్ తాను తల్లిదండ్రులకు చిన్నప్పటి నుండి సపోర్ట్ గా ఉంటూ మొదటి నుండి కష్టపడే వారు చిన్నముప్పారంలో చిన్న హోటల్ పెట్టీ వ్యాపారంలో మొదటి స్థానం లో ఉండే వారు ఆ తదనంతరం కాల క్రమేనా కుటుంబం మొత్తం హైదరాబాద్ వెళ్లడం జరిగింది. అలా వృత్తి రీత్యా తల్లి తండ్రులు హోటల్ నిర్వహిస్తూనే కారుపోతుల మహేష్ గౌడ్ సాయి గణేష్ ఎంటర్ ప్రైజెస్ అనే ఒక ప్రైవేట్ సంస్థను స్థాపించి హైదరాబాదులోని బాచుపల్లి ఏరియాలో నివాసం ఉంటూ అక్కడ ఉండబడిన కార్పొరేట్ ప్రైవేటు సంస్థలకు మ్యాన్ పవర్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ ఓపెన్ చేసి కార్పొరేట్ సంస్థలకు మ్యాన్ పవర్ ను పంపిస్తూ కొన్ని వేల మందికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ, పెద్ద పెద్ద ప్రైవేటు సంస్థలలో పని చేస్తున్న వారి యొక్క కుటుంబ పాలిత దేవుడు గా నిలిచినటువంటి కారుపోతుల మహేష్ గౌడ్ ప్రస్తుతం హైదరాబాద్ పటాన్ చెరువు అమీన్ పూర్ లో సెటిల్ కావడం జరిగింది. మాకు అలాంటి ఎస్.ఎస్సి మిత్రడు కావడం మా ఊరు వాస్తవ్యుడు కావడం మాకు ఆనందకరము అని హర్ష భావం తెలియపరుస్తూ,ఎస్. ఎస్. సి.బృందం తరఫున కారుపోతులా మహేష్ గౌడ్ బర్త్ డే వేడుకలు నిర్వహిస్తు,ఈరోజు పారిశుద్ధ కార్మికులకు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్. ఎస్. సీ. మిత్రబృ ందం మహేష్ గౌడ్ అభిమానులు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు, పాల్గొనడం జరిగింది.

# ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి మహిళా సాధికారతతోనే సాధ్యం...

## జిల్లా వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ

**అనకాపల్లి ప్రతినిధి దేవరాపల్లి, ఫిబ్రవరి,25.** రాష్ట్రంలో మహిళా సాధికారత ద్వారానే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని సీఎం జగనన్న నమ్ముతున్నారని, పథకాలు కూడా ప్రతి దశలో నిజమైన మహిళా సాధికారత లక్ష్యంగా, సామాజిక అభివృద్ధి దిశగా ఉన్నాయని, స్త్రీలు అంటే ఆకాశంలో సగం' అనే నానుడి ఉందని, రాజకీయంగా, ఆర్థికంగా ఇతర అంశాలలో వారికి నిజంగా మనం సగం వాటా ఇస్తున్నామా లేదా అని మన గుండెల మీద చెయ్యి వేసుకుని ఆలోచించాలని తారువ లో నిర్వహించిన జిల్లా మహిళా విభాగం సమీక్షా సమావేశంలో వైసీపీ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ పేర్కొన్నారు.మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి దేశానికి దిశానిర్దేశం చేయాలనే ఉద్దేశ్యంతో నామినేటెడ్ పదవుల్లో 50% మహిళలకు ఇచ్చే విధంగా చట్టాన్ని



రూపొందించామని" ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెలిపారని, ఏపీ ప్రభుత్వం ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా దాదాపు రూ.95,867.10 కోట్లు 3,43,02,005 మంది మహిళా లబ్ధిదారులకు మరియు ప్రత్యక్ష ప్రయోజన బదిలేతర ద్వారా దాదాపు రూ.75,670.05 కోట్లు 30,76,018 మంది మహిళా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు గానూ ఖర్చు చేశారని, సామాజిక-ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం మరియు మహిళలు మరియు పిల్లల రక్షణ, ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, పోషణ, జీవనోపాధి మరియు దూషణ నుండి రక్షణ వంటి వివిధ పథకాలను నవరత్నాలు గొడుగు కిందకు తీసుకొస్తూ వైఎస్ఆర్ ప్రభుత్వం అత్యధికంగా రూ. 55,015.20 కోట్లతో మహిళల కోసం ప్రత్యేకంగా జెండర్ బడ్జెట్ను ప్రవేశపెట్టిందని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా 100% మహిళలు, బాలికలనే లక్ష్యంగా చేసుకుని మొత్తం 17 పథకాలకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో ?27,697.57 కోట్ల బడ్జెట్ కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, దేవరాపల్లి, మాడుగుల, కోటపాడు మండలాల పార్టీ అధ్యక్షులు , జిల్లా మహిళా విభాగం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.



**అనకాపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25** కోడి పందాలు, జూదం తదితర లు అరికట్టేందుకు పోలీసులు దాడి చేసి 6 కేసులు నమోదు చేసి, 24 మంది నిందితులను అరెస్టు చేసి, రూ.18,760/- నగదు, 2 పందెం కోళు ,, 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న జిల్లా పోలీసులు. మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురు పై కేసులు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 10 మంది పై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 168 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.23,480/- లు విధించారు. ప్రజలకు దిశాయాప్‌పట్ల అవగాహన కల్పించి, 28 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,03,229 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,814 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 26 కేసులు నమోదు చేసి, 22 మంది నిందితులను అదుపులోనికి తీసుకుని, 43 లీటర్ల అక్రమ మద్యం, 60 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకుని, 1500 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన పోలీసులు. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ వారిఆదేశాల మేరకు మాఘ పౌర్ణమి జాతర స్నానాల కోసం జిల్లాలోనిసముద్ర తీరా ప్రాంతాల్లోలక్షలాది మంది పుణ్యస్నానాలు జిల్లా పోలీసుల పటిష్ట భద్రత, బందోబస్తు విధులు నిర్వహించడం వలన ప్రశాంతంగా ముగిసాయి. ఎస్పీ ఆదేశాలతో రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, పోలింగు కేంద్రాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమయ్యి ఎన్నికలకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# ఆచార్య శ్రీ విద్యాసాగర్ మహారాజ్ కీ జైనుల ఘన నివాళి



**గార్ల ఫిబ్రవరి 25** ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ జీ మహారాజ్ 18 ఫిబ్రవరి 2024న సల్లేఖానా పద్ధతిలో సమాధి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లాలోని డోంగర్‌ఘర్‌లో ఉన్న 'చంద్రగిరి తీర్థం' వద్ద 'సల్లేఖన' నిర్వహించి తన దేహాన్ని విడిచిపెట్టారూ. ఆచార్య జీ మృతితో జైన సమాజం మొత్తం శోక సంద్రంలో మునిగిపోయింది. ఈ సందర్భంగా ఆదివారం భారతదేశ వ్యాప్తంగా నివసిస్తున్న జైన సమాజం మతస్థులు అంతా కలిసి ఆచార్య విద్యాసాగర్ మహరాజ్‌కు నివాళి అర్పించారు. అదే విధంగా గార్ల జైన మత సభ్యులు అందరూ గార్ల వీధుల గుండా నినాదాలు తీస్తూ భారీ ర్యాలీగా మండల కేంద్రంలోని శాంతి నాథ్ దిగంబర జైన్ మందిర్ చేరుకుని గురూజీకి నివాళులర్పించారు.
అనంతరం జైన్ మతస్తులు మాట్లాడుతూమహారాజ్ జీ 22 వయస్సు లోనే ముని దీక్షా నీ తీసుకున్నారని, వారు దాదాపు 55 సంవత్సరాలు ముని దీక్ష లో ఉంటు జైన మతాన్ని మరియు వాటి నియమాలను చిత్త శుద్ధి తో అనుసరించేవారని తెలిపారు, ఈ కార్యక్రమంలో గార్లలోని జైన్ కుల మత కులస్తులు, చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు కూడా భారీగా పాల్గొన్నారు...

# మీడియాపై దాడి తగదు

## -జర్నలిస్ట్ శంకర్ ప్రజా గొంతుక...దాన్నే నొక్కుతారా



**పెద్దేముల్ :** తాండూర్ మాజీ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి జర్నలిస్ట్ శంకర్ పై దాడిని ఖండిస్తూ ప్రజాస్వామ్యంలో నాలుగో సింహం మీడియా అని, అట్టి మీడియాపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంను ఖుని చేయడమే అని అన్నారు. కత్తి కంటే కలం గొప్పదని దాన్నే నరికే ప్రయత్నం చేస్తున్నారంటే ప్రజాస్వామ్యం ఎక్కడ ఉంది అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన ప్రజ గొంతుకగా పని చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ శంకర్ పై దాడి చేయడం ఏమిటని అన్నారు. ఇంత నీచంగా వ్యవహరిస్తారా, మీడియా నే నొక్కి ఎం శాశించాలి అని అనుకుంటున్నారని విమర్శలు చేశారు. శంకర్ పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించి ప్రజాస్వామ్యంను కాపాడాలని అన్నారు. శంకర్ కు మద్దత్తు గా ఉంటామని తెలిపారు.

# స్విమ్మింగ్ అసోసియేషన్ కలిసిన మలసాల భరత్





**అనకాపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25**
ఎన్టీఆర్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ జి రామ్మూర్తి ఆధ్వర్యంలో స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రతినిధులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆదివారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, యువజన విభాగం నాయకుడు ఉగ్గిన అప్పారావు, శంకరం పంచాయితీ సర్పంచి పసుపులేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధికి బాటలు వేస్తున్న 'ఎన్‌జిఓ'లు

## (27 ఫిబ్రవరి "ప్రపంచ ఎన్‌జీఓల దినం" సందర్భంగా)

ప్రపంచ మానవాళి సామాజిక, ఆర్థిక, పర్యావరణ సవాళ్లకు ధీటైన సమాధానాలను వెతుకుతూ, ప్రజల సమగ్రాభివృద్ధిలో ప్రభుత్వేతర సంస్థల ప్రాధాన్యాలను వివరిస్తూ, అలాంటి సంస్థలను ప్రోత్సహించడం, గుర్తించడం అనే లక్ష్యాలతో ప్రతి ఏట 27 ఫిబ్రవరి రోజున ప్రపంచ దేశాలు "ప్రపంచ ప్రభుత్వేతర సంస్థల దినం (వరల్డ్ నాన్-గవర్నమెంటల్ ఆర్గనేజేషన్ డే) పాటించుట ఆనవాయితీగా మారింది.

లాభాపేక్షలేని, దాతృత్వ, పౌరసమాజ సంస్థలు ప్రభుత్వంతో సంబంధం లేకుండా సమాంతర వ్యవస్థలుగా సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న సంఘాలను ఎన్‌జిఓలుగా పిలుస్తాం. ప్రపంచ ఎన్‌జీఓల దినం - 2024 నినాదంగా "సుస్థిర భవిత నిర్మాణం : ఐరాస నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030ను చేరడానికి ఎన్‌జీఓల చొరవ" అనబడే అంశాన్ని తీసుకొని విస్తృత ప్రచారం చేయడానికి ఏర్పాట్లు చేశారు. ప్రపంచ మానవాళికి సవాళు విసురుతున్న పలు సమస్యలకు ప్రభుత్వేతర సంస్థలు (ఎన్‌జీఓ) చూపిస్తున్న పరిష్కారాలను ప్రస్తుతిస్తూ ప్రపంచ సుస్థిరాభివృద్ధి మాత్రమే ధ్యేయంగా సేవలను అందిస్తున్న ఎన్‌జీఓల అంకితభావాన్ని గుర్తించడం మానవాళి కనీస కర్తవ్యంగా భావించాలి.

ఎన్‌జిఓలు చేస్తున్న విస్తృత కృషి:

ప్రపంచవ్యాప్తంగా 10 మిలియన్ల ఎన్‌జీఓల ద్వారా 50 మిలియన్ల స్వచ్ఛంద కార్యకర్తలు నేడు ప్రపంచ దేశాల్లో సేవలను అందిస్తున్నారు. 2030 నాటికి 20 మిలియన్ల ఎన్‌జీఓలు, 100 మిలియన్ల కార్యకర్తలు నిరంతరం అందించనున్నారని అంచనా వేస్తున్నారు. భారత్‌లో 1.87 లక్షల ఎన్‌జీఓలు నమోదు కాగా అత్యధికంగా యూపీలో 26,270 ఎన్‌జీఓలు, మహారాష్ట్రంలో 24,784 సంస్థలు రిజిస్టర్ అయ్యాయి. లాభాపేక్ష రహితంగా పలు ఎన్‌జిఓలు ప్రపంచ దేశాల్లో నిస్వార్థ సేవలను అవసరార్థులకు చేయడం నిరంతరంగా జరుగుతున్నది. ప్రభుత్వ యంత్రాంగాలతో సంబంధం లేకుండా సమాంతర వ్యవస్థలుగా నాన్-ప్రాఫిట్ ఆర్గనైజేషన్స్ అనుక్షణం సాధన చేస్తున్నాయి. మానవ హక్కుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, పేదరిక నిర్మూలన, సుస్థిరాభివృద్ధి, విద్యా వితరణ, ప్రజారోగ్య వసతుల కల్పన, శాంతి స్థాపనకు దోహదపడడం, సంక్షోభాల పరిష్కారం లాంటి పలు ప్రజాహిత కార్యక్రమాలను ఏన్‌జిఓలు నిర్వహిస్తున్నాయి. సామాజిక ఔత్సాహిక వేత్త "మార్సిస్ లియోర్స్ స్కధ్మనిస్" అనబడే వ్యక్తి చొరవతో 2009లో ప్రపంచ ఎన్‌జిఓల దినం ప్రారంభమైంది. 2014లో ఐరాస, యూరోపియన్ యూనియన్‌ల చొరవతో ప్రపంచ ఎన్‌జీఓల దినం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

ప్రపంచ ఎన్‌జీఓల దినం కార్యక్రమాలు:

ప్రభుత్వాలు, మానవ సంఘాలు, పౌర సమాజం, విద్యావేత్తలు తదితరులు కలిసి ఎన్‌జీఓలను సన్మానించడం, సేవలను ప్రస్తుతించడం, వారి పాత్రను సామాన్యులకు తెలియజేయడం, ఎన్‌జీఓలతో కలిసి పని చేయడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికలు చర్చిస్తాయి. ఎన్‌జీఓలకు ఆర్థిక వనరులను కల్పించడం, పాలసీల్లో సానుకూల మార్పులు చేయడం, స్వచ్ఛంద కార్యకర్తలను పెంచడం, ప్రపంచ దేశాల్లో అవగాహనలు కల్పించడం లాంటి కార్యలను చేపట్టడం మంచిది. ప్రపంచ దేశాల్లో సుస్థిరాభివృద్ధి విస్తరణలు, సకారాత్మక మార్పులకు ఉత్ప్రేరకాలుగా పని చేయడం, శాస్త్రసాంకేతికతను సమాజ హితానికి వినియోగించడం, ప్రపంచ స్థాయి సంస్థల సహకారం తీసుకోవడం, పౌరసమాజాన్ని బలోపేతం చేయడం, స్థానిక సమస్యలను పరిష్కరిస్తూ ప్రపంచ శాంతికి ఊతం ఇవ్వడం, డొనేషన్స్ (విరాళాలు) ఇవ్వడం లాంటి ప్రజాహిత కార్యక్రమాలను స్వచ్ఛంద ఎన్‌జీఓలు నిర్వహించడం ముదావహం.

1945లో ఐరాస తీసుకున్న నిర్ణయంతో "నాన్-గవర్నమెంటల్ ఆర్గనైజేషన్" అనే పేరును ఖరారు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు అనుభవిస్తున్న సమస్యలకు పరిష్కారాలను ప్రభుత్వాలు మాత్రమే చేయలేవని తెలిసిన సందర్భంలో సమాంతర వ్యవస్థలుగా ఎన్‌జిఓలు తమకు తోచిన సహాయాలను స్వచ్ఛందంగా, లాభాపేక్ష లేకుండా అంకిత భావంతో చేయడాన్ని హర్షిస్తూ వారికి మన చేయూతను ఇద్దాం, సుస్థిరాభివృద్ధికి బాటలు వేద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# బతుకో జగన్నాటకం

చీకటివెలుగుల జగన్నాటకంలో..
అమావాస్య కుమ్మరించిన చీకట్లోంచి..
పిండారబోసిన పౌర్ణమి వెండివెలుగులోకి..
పయనమే ప్రమేరీదం, భగవద్గీత సారం !

చీకటి వెలుగుల ఆధిపత్యపోరులో..
దీపం కొండెక్కుతే గాఢాంధకారం
చీకటి తోకముడుస్తే ప్రకాశం ఖాయం
అజ్ఞాన పొర తొలగితేనే సుజ్ఞాన జననం !

రెండు తీరాల మధ్య నది నడకలు
రెండు ఉషోదయాల మధ్య చిక్కటి చీకటి
గెలుపోటముల మధ్య సన్నని గీతలు
రెండు జయాల మధ్య అపజయ భయాలు
"మధ్య" మర్మమెరుగుటేగా జీవించే కళ !

మధుపాళీ

# అమరుల స్ఫూర్తితో బిజెపి పాసిజానికి వ్యతిరేకంగా పోరాడండి!

**– ఘనంగా కామ్రేడ్ కత్తెరమల్ల పోచన్న ఆరుముల్ల భూమన్న ల 32వ వర్ధంతి**



**(గోదావరిఖని) ఫిబ్రవరి 25**
కామ్రేడ్ కత్తెరమల్ల పోచన్న, ఆరుమూళ్ళ భూమన్న ల 32 వ వర్ధంతి సందర్భంగా రామగుండం హౌసింగ్ బోర్డ్ స్తూపం వద్ద జెండా ఆవిష్కరించి రెండు నిమిషాలు మౌనం పాటించి కామ్రేడ్ పోచన్న, ఆరుమూళ్ళ భూమన్నల చిత్రపటాల కు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా లిప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర నాయకులు ఆరుముళ్ళ తిరుపతి, అఖిలభారత రైతు–కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య లు మాట్లాడుతూ 1992 లో కొంతమంది అరాచక శక్తులు విప్లవం ముసుగులో కామ్రేడ్ కత్తెరమల్ల పోషన్నను హత్య చేయడం జరిగిందని అలాగే ఆరుమూళ్ళ భూమన్న ను బూటక ఎన్కౌంటర్ లో పోలీసులు కాల్చి చంపడం జరిగిందని అన్నారు. దేశంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం పాసిజం పెరిగిపోతున్న సందర్భంలో ఇలాంటి విప్లవ వీర యువ కిశోరాలను కోల్పోవడం సమాజానికి నష్టకరమని అన్నారు.దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని నిత్యవసర ధరలు ఆకాశాన్ని ఉంటాయని కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మికులను రైతులను ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.కామ్రేడ్ కత్తెర మల్ల పోచన్న, కామ్రేడ్ ఆరుమూళ్ళ భూమన్న లు ఏ ఆశయం కోసం పోరాడారో ఆ అమరులు అందించిన పోరాట స్ఫూర్తితో మతోన్మాద బిజెపి ప్యాసిజానికి వ్యతిరేకంగా పోరాడినప్పుడే వారికి నిజమైన నివాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లిఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేష్ నాయకులు పైడిపల్లి రమేష్, బొంతు ఆనంద్, గొట్టే శంకర్, తమ్మనవేణి రాజకొమురయ్య, లింగంపల్లి శంకర్, ఎండి రఫీక్, నరసయ్య. తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ కు విముక్తి కలిగించింది నరేంద్ర మోడీ



**(గోదావరిఖని) ఫిబ్రవరి 25**
భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలైంది కానీ జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ వల్ల అక్కడ కాలేదు భారతదేశంలో రెండు చట్టాలు విభజించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఏ ప్రధాని కూడా చేయని సాహసం నరేంద్ర మోడీ చేసి జమ్మూ కాశ్మీర్ కూడా విముక్తి కలిగించాడు అని అన్నారు 370 ఆర్టికల్ వల్ల అక్కడ ఎస్సీ ఎస్టీలకు ఓబిసి వాళ్లకు రిజర్వేషన్లు కలగలేదని దానివల్ల నష్టపోయింది చాలా పేద కుటుంబాలని నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత భారతదేశంలో ఒకే చట్టం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కింది అని చెప్పారు ఆ తర్వాత ఏ గ్రామానికి వెళ్ళినా కూడా తెలంగాణ ప్రాంతంలో కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోటే గ్రామాలు అభివృద్ధి చెందాయని రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని అన్నారు దేశంలో ఎక్కడికి వెళ్లినా గ్రామాలు అభివృద్ధి చెందినా అంటే కేంద్ర నిధుల తోటి అని అలాగే దేశంలో రోడ్లు బాగుపడ్డాయి అంటే కేంద్ర నిధులే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఒకే చట్టం ఒకే రకమైన అభివృద్ధి నరేంద్ర మోడీ గారి లక్ష్యం రామ మందిరం మీద అనేకమైన ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు అయోధ్యలో బాల రామ మందిరాన్ని నిర్మించి ప్రారంభించిన ఘనత నరేంద్ర మోడీది అన్నారు.

# రామగుండం అభివృద్ధికి 100 కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దే..

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు పాలాభిషేకం**

**(గోదావరిఖని) ఫిబ్రవరి 25** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.100కోట్లు కేటాయించడాన్ని హర్షిస్తూ...కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్యులు శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్రపటాలకు పాలాభిషేకం.రామగుండం మున్సిపల్ అభివృద్ధి కొరకై రూ.126కోట్లు సీఎం గ్రాంట్స్ రూ.10కోట్లు, డీఎంఎఫ్‌టీ నుంచి రూ.16కోట్లు, మున్సిపల్ గ్రాంట్స్ క్రింద రూ.100కోట్లు మంజూరు చేయించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్ మహంకాళి స్వామి గార్లు హాజరై మక్కాన్‌సింగ్, శ్రీధర్‌బాబు, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రామగుండం ప్రాంతాన్ని బీఆర్‌ఎస్



పాలకులు నిర్వీర్యం చేశారని, కేవలం పేపర్‌లలో ప్రకటనలకు పరిమితమై అంకెల గారడీ చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రజాపాలన రూ.126కోట్లు రామగుండం అభివృద్ధికి మంజూరు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎండీ ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, పాతిపెల్లి రవి, పెండ్యాల మహేష్, బొమ్మక రాజేష్, సుతారి లక్ష్మణ్‌బాబు, కొప్పుల శంకర్, గట్ల రమేష్, తాళ్లపెల్లి యుగంధర్, చుక్కల శ్రీను, దాసరి సాంబమూర్తి, ఉమాదేవి, అనుమ సత్యనారాయణ, పంజా శ్రీను, గడ్డం శేఖర్, దూళికట్ట సతీష్, ఫజల్, నజీమోద్దీన్, ఉదయ్ రాజ్, నజీమ్, మారెంగుల రమేష్, మాలెం మధు, అబిద్, శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడి రవి, గడ్డం శ్రీను, గుంపుల తిరుపతి, బోడకుంట రజిత, గఫూర్, కుంట సది, చెరుకు శంకర్, చంద్రమోహన్, పత్తెం రాజు, ఆడెపు రవి, మల్లేష్‌యాదవ్, బ్కెరిమల్ల రాజ్‌కుమార్, గోపగోని మల్లయ్య, మొబిన్, రాంటెంకి శ్రీను, బొంతల లచ్చన్న, దాముక పవన్, శ్యాంసుందరచారి, జనగామ స్వామి, రామ్‌రాజ్, వీరారెడ్డి, జనగామ సది, ఆసీఫ్, ఇండ్ల ఓదెలు, తిరుపతిరెడ్డి, ఉపేంద్రచారి, రామిళ్ల శివ పాల్గొన్నారు.

# కంటి చికిత్సల శిబిరం విజయవంతం



**జగిత్యాల, ఫిబ్రవరి 25** :జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తన ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత కంటి చికిత్స ల శిబిరం విజయవంతమైంది. స్వతహాగా వైద్యుడు అయిన డాక్టర్ సంజయ్ కుమార్ పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ ల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ, పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు 19 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి,ఉచిత మందులు,కళ్ళ అద్దాలను ఎమ్మెల్యే సంజయ్ పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి చూపు సమస్య తలెత్తినప్పుడు వెంటనే పరీక్ష నిర్వహించుకొని అవసరమైన చికిత్సలు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్,ధరూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్, రాయికల్ మాజీ ఏ యం సి వైస్ చైర్మన్ బర్కం మల్లేష్ ,పట్టణ యూత్ ఉప అధ్యక్షులు ఏనుగుల రాజు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం కండి

బీఎస్పీ పార్టీ విజయం కోసం నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



**జగిత్యాల ఫిబ్రవరి 25** : పార్లమెంట్ ఎన్నికలకు బిఎస్పి పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు బల్కం మల్లేష్ యాదవ్, అధ్యక్షతన జిల్లా సమీక్ష సమావేశం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ 1 అదిలాబాద్ నిజామా బాద్, కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ పుప్పాల లింబాద్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సైనికులుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లాలో ధర్మపురి, కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గంలలో నియోజకవర్గ మండల బూత్ కమిటీలు వేసి పార్టీ పటిష్ఠానికి కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పెట్రోల్ డీజిల్ సిలిండర్ ధరలు పెరుగుదల గురించి, నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రధాని మోసం చేసడని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మడం బిజెపి ప్రభుత్వానికి సిగ్గుచేటని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి చిర్ర శంకర్ జిల్లా అధ్యక్షుడు బల్కం మల్లేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి రఫీక్, ధర్మపురి కోరుట్ల జగిత్యాల నియోజకవర్గం నాయకులు గొర్రె భీమన్న, మారెన్ పెల్లి శ్రీధర్, శ్రీనివాస్ రాంపల్లి, బాలరాజు, నక్క గంగాధర్, ప్రవీణ్, శంకర్, తిరుపతి, శేఖర్, వేణు, బన్నీ, రమేష్ లతో పాటు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

.. బీఎస్పీలో పలువురి చేరిక...

మల్యాల మండల కేంద్రానికి చెందిన బిసి వర్గానికి చెందిన జలంధర్ అంజయ్య, జగిత్యాల పట్టణానికి చెందిన ఎండి రఫీక్ ,మెట్ పల్లి మండలానికి చెందిన తదితరులు చేరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

# లింగంపేట్ లో బోల శంకరున్నీ దర్శించుకున్న చల్మెడ



**మేడిపల్లి ఫిబ్రవరి 25** :జగిత్యాల జిల్లా భీమరం మండలంలోని ఈదుల లింగంపేట గ్రామంలో ఆదివారం రోజున వేములవాడ నియోజకవర్గం టిఆర్ఎస్ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు భోల శంకరుని ఆలయంలో శంకరున్నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ ఓద్దునేని హరి చరణ్ రావు,లోక గణపతి రెడ్డి, రాన వేణి శంకర్,గోపి మల్లయ్య, పల్లె రాజు, కంచి శంకర్, ఏలేటిరాజారెడ్డి,ఎలుమల్ల గంగారెడ్డి, మల్లికా అశోక్,గంగపు ఆనందం, లోక రవి,అరిసె అనిల్, ఈలేటిగంగారెడ్డి, పాలుకా అశోక్, సాంబమల్లేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల, పెన్షనర్ల వైద్య ఖర్చులపై ప్రభుత్వ వివరణ

**– టీ పెన్షనర్ల జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్.**



**జగిత్యాల, ఫిబ్రవరి 25,** :ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ పొంది తిరిగి అదే ప్రభుత్వ మెడికల్ రీయింబర్స్ మెంట్ పొందవచ్చునా?అనే విషయంలో ప్రభుత్వం జారీ చేసిన వివరణాత్మక ఉత్తర్వులను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. జీవో.నెంబర్ 77 ద్వారా ప్రభుత్వ ఉద్యోగి,పెన్షనర్ వైద్య చికిత్స లకు అయిన ఖర్చులు ప్రైవేట్ ఇన్సూరెన్స్ ద్వారా పొందినప్పటికీ తిరిగి ప్రభుత్వ మెడికల్ రీయింబర్స్ మెంట్ ద్వారా పొందే వీలుందని,అయితే వైద్య ఖర్చులకు అయిన మొత్తం బిల్ కంటే ఎక్కువగా పొందే వీలు లేదని ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వుల్లో వివరించారని హరి ఆశోక్ కుమార్ ఉద్యోగుల, ఉపాద్యాయుల, పెన్షనర్ల సమాచారం కోసం తెలిపారు.

# పెన్షనర్స్ వాయిస్ ఆవిష్కరణ



**జగిత్యాల ఫిబ్రవరి 25** :తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ రూపొందించిన పెన్షనర్ల గొంతుక లా మలచిన పెన్షనర్స్ వాయిస్ మాస పత్రికను ఆ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ఆవిష్కరించారు.ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొంది టీ ఉద్యోగుల జేఏసి అనుబంధ అసోసియేషన్ గా పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో పోరాడుతున్నదన్నారు.తమ అసోసియేషన్ వినతిపై పెన్షనర్ల సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీఇచ్చారన్నారు.ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకు పోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాష్,ఎం.డి.యాకూబ్,దిండిగాల విట్ఠల్,మహిళా కార్యదర్శి బి.కరుణ,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కొయ్యడ సత్యనారాయణ ,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్,మల్యాల అధ్యక్షుడుఎం.డి.యాకూబ్ ,ధర్మపురిఅధ్యక్షుడుకండ్లేగంగాధర్,రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్రావు,తదితరులు పాల్గొన్నారు.

# స్వాములు మృతి పట్ల సంతాపం



**జోగులమ్మ గద్వాల, ఫిబ్రవరి 25,**

మానవపాడు మండలం అమర వాయి గ్రామానికి చెందిన రిపోర్టర్ స్వాములు అనారోగ్యంతో మరణించడంతో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ స్వాములు మృతి పట్ల సంతాపం వెలిబుచ్చారు. ఈ మేరకు అమరవాయి గ్రామానికి వెళ్లి స్వాములు భౌతిక దేహం నుంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ కురుమన్న తదితరులు ఉన్నారు.

# 10 ఏళ్ల బిజెపి మోడీ ప్రభుత్వ పాలనలో అనేక ప్రజా అభివృద్ధి సంక్షేమ పథకాలు

**– కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి దారులను నేరుగా కలవండి, మోడీ ప్రభుత్వానికి అండగా నిలిచేలా కృషి చేయండి**
**– అన్ని వర్గాల ప్రజా సంక్షేమానికి అండగా మోది గ్యారెంటీ**
**– కరీంనగర్ పార్లమెంటు కార్యాశాల ప్రోగ్రాంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి, లాభార్ది సంపర్క్ అభియాన్ కన్వీనర్ కొల్లి మాధవి వ్యాఖ్యలు**

**కరీంనగర్, ఫిబ్రవరి 25,** : కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ లక్ష్యంగా కొనసాగు తుందని, పదేళ్ల బిజెపి ప్రభుత్వ పాలనలో అనేక ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయని, సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధి దారులను బిజెపి శ్రేణులు నేరుగా కలిసి, మోడీ ప్రభుత్వానికి మద్దతుగా అండగా నిలిచేలా తగిన కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి, లాభార్ది సంపర్క్ అభియాన్ రాష్ట్ర కన్వీనర్ కొల్లి మాధవి అన్నారు. ఆదివారం కరీంనగర్లోని రేకుర్తి మహాలక్ష్మి గార్డెన్లో కరీంనగర్ పార్లమెంటు కార్యాశాల లాభార్ది సంపర్క్ అభియాన్ ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా 2014 నుండి బిజెపి మోదీ ప్రభుత్వం భారతదేశము అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ప్రధానంగా పేదలు, యువత, రైతులు, మహిళలు అభివృద్ధి చెందే విధంగా బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆత్మ నిర్భర్ భారత్, వికసిత్ భారత్ లక్ష్యంగా విశ్వ గురువుగా దేశాన్ని మార్చడానికి మోడీ ప్రభుత్వం అడుగులు వేసిందన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 80 కోట్ల భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నాలుగు కోట్లకు పైగా పేదలకు పక్కా ఇల్లు, జల్జీవన్ మిషన్ కింద 14 కోట్ల పైగా ఇల్లులకు నల్ల నీరు, 100శాతం ఇల్లులకు విద్యుత్ సరఫరా, ప్రధానమంత్రి స్వనిది యువజన స్వనిది యోజన కింద 53 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణ వితరణ , 50 కోట్ల కంటే ఎక్కువ జన్ ధన్ ఖాతాలను తెరవడంతో బ్యాంకింగ్ వ్యవస్థకు పేదలను అనుసంధానం చేయడం, ప్రధానమంత్రి కిసాన్ సామాన్ నిధి ద్వారా 11.8 కోట్లకు పైగా రైతులకు 2.8 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సాయం, 10 కోట్లకు పైగా ఉచిత ఎల్పిజి కనెక్షన్లు, 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం, ఆయుష్మాన్ భారత్ కింద 55 కోట్ల లబ్ధిదారులకు రూపాయలు ఐదు లక్షల ఆరోగ్య రక్షణ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు బిజెపి అంత్యోదయ మూల సూత్రంతో నే అమల్లోకి వచ్చాయన్నారు. అలాగే భారతదేశం ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, డిజిటల్ లావాదేవీల్లో నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. జమ్మూ కాశ్మీర్ ఆర్టికల్ 370, అయోధ్య రామ మందిరం, మహిళలకు 33% రిజర్వేషన్, త్రిబుల్ తలాక్ రద్దు, డిజిటల్ కరెన్సీ , కరోనా వ్యాక్సిన్, చంద్రయాన్ 3, జీ 20 శిఖరాగ్ర సమావేశాల సక్సెస్, మేక్ ఇన్ ఇండియా , ఆత్మనిర్భర్ భారత్ వందే భారత్ రైళ్లు, నేషనల్ హైవేలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, వన్ నేషన్ వన్ రేషన్ లాంటి అనేక పనులు మోడీ ప్రభుత్వ పనితీరుకు అద్దంపడతాయన్నారు. 2014 కంటే ముందు, ఆ తర్వాత అనే విధంగా భారతదేశం మారిందని, మోడీ ప్రభుత్వ సాసోహిత నిర్ణయాలు , పాలన విధానాలతో దేశం బలమైన శక్తిగా అవతరించిందన్నారు. మోడీ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు మోదీ గ్యారంటీ పథకాలుగా మారాయని, వీటితో అనేకమంది లబ్ధి పొందారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని మోడీ ప్రభుత్వ లబ్ధిదారులను కలిసి బిజెపి ప్రభుత్వానికి అండగా మద్దతుగా వారంతా నిలవడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బత్తుల లక్ష్మీ నారాయణ, మాడ వెంకటరెడ్డి, గోపి, లాభార్ది సంపర్క్ అభియాన్ ప్రోగ్రాం కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్లు రంగు భాస్కరాచారి, మల్లికార్జున్, అసెంబ్లీ దూబాల శ్రీనివాస్, ముత్యాల జగన్ రెడ్డి, గౌతం రెడ్డి, శ్రవణ్ , దండు కొమరయ్య, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ పటేల్, జాడి బాల్ రెడ్డి, మండల అధ్యక్షులు రతన్, సంతోష్, శేఖర్ , సుగుర్తి జగదీశ్వర చారి, రాపాక ప్రవీణ్, జీడి మల్లేశం, సంపత్ రావు, శ్రీరాములు , శ్రీనివాస్, పాదం శివరాజ్, పురం హరి, తనుకు సాయి తదితరులు పాల్గొన్నారు.





# సమ్మక-సారక్క మొక్కులు





**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 25,**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీ లోని నక్కలగూడ గ్రామంలో ఆదివారం ఘనంగా సమ్మక-సారక్క మొక్కులు ప్రజలు చెల్లించుకున్నారు. కోరుకున్న వారికి కొంగుబంగారంగా నిలుస్తున్న అమ్మవార్లు నక్కలగూడ గ్రామంలో వెలిసినటువంటి సమ్మక సారక్క తల్లులని ప్రజలు తెలియజేశారు. దాదాపుగా 35 సంవత్సరముల నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ప్రజలు తండోపతండాలుగా వచ్చి అమ్మవార్లకు ఓడి బియ్యం,నిలువెత్తు బంగారం, నైవేద్యాలు సమర్పించు కుంటున్నారని పూజార్లు అర్కిల్ల బ్రహ్మయ్య, వద్దురి బిక్కు తెలియజేశారు.

# సాగు చేస్తున్న ప్రతి సెంటు వ్యవసాయ భూమికి రైతు భరోసా ఇవ్వాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, :**సాగు చేస్తున్న ప్రతి సెంటు వ్యవసాయ భూమికి రైతు భరోసా సాయం అందించాలని తెలుగు రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోదాడలో ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా విషయంలో రోజుకో తీరులో వార్తలను ప్రచారంలోకి తెస్తూ రైతులను ఆందోళనకు గురి చేస్తుందని ఆరోపించారు. ఒకరోజు ఐదు ఎకరాల వారికే నని, మరోరోజున సాగులో లేని వ్యవసాయ భూములకు రైతు భరోసా సాయం లేదని ప్రచార మాధ్యమాలలో వస్తున్న వార్తలు రైతులలో గందరగోళం కలిగిస్తున్నాయని చెప్పారు. డీజిల్, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీలు ఖర్చులు విపరీతంగా పెరిగినందున, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేనందున, వ్యవసాయం చేయటంతో నష్టం తప్ప లాభం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. కనుక ఎన్ని ఎకరాలు ఉన్న రైతుకైనా కేవలం తను సాగు చేస్తున్న ప్రతి సెంటు భూమికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా సాయం అందించాలని, చెమటోడ్చి కష్టపడు తున్నప్పటికీ ఆర్ధికంగా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు, డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం పెట్టుబడికి అదనంగా 50 శాతం ఇచ్చి, వ్యవసాయ రంగాన్ని, దేశానికి వెన్నెముకైన రైతాంగాన్ని బ్రతికించాలని వెంకటేశ్వరరావు కోరారు.

# రైతులెవరు అధైర్య పడవద్దు

**- చివరి సాగు పంట కోసం, నీళ్ల కోసం కృషి చేస్తాం...**

**- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడితేల ప్రణవ్**







**హుజురాబాద్, ఫిబ్రవరి 25 :**
కమలాపూర్ మండలాల గ్రామాల రైతులకు సాగునీరు కోసం, కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులకు సాగు పంటలకు సరిపడే నీళ్లు అందించేందుకు, ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి, సహాయ సహకారాలు అందించాలని, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఇన్చార్జ్ వొడితేల ప్రణవ్ ని కోరారు. కమలాపూర్ మండలం లోని శనిగరం, లక్ష్మీపురం, గుంటూరు పల్లి గ్రామాలకు చెందిన రైతులు తమ పంట పొలాలకు ఎస్ ఆర్.ఎస్.పి.కెనాల్ ద్వారా సాగునీళ్లు అందడం లేదని, శనివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ను కలిసి, తమ ఆవేదన
వ్యక్తం చేశారు. డిబీఎం 22ఏ, 22బీ కెనాల్ ద్వారా సాగు నీరు విడుదల చేస్తూ, వారబందీ పెట్టడం వల్ల, చివరి ఆయకట్టు పంటలకు నీరు అందడం లేదని, రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సాగు నీరు సమస్య పరిష్కారం కొరకు ఎస్ఆర్ఎస్పి అధికారులతో వొడితల ప్రణవ్ ఫోన్లో మాట్లాడుతూ, రైతుల సాగు నీళ్లు కొరకు ఎస్ఆర్ఎస్పి అధికారుల సహకారాలు, రైతులకు అందించాలని కోరారు. సాగునీరు అందించకపోతే పంటలు ఎండిపోయి, రైతులు నష్టపోతారని, రైతులకు సాగునీరు అందిచాలని కోరారు. స్పందించిన ఎస్సారెస్పీ అధికారులు, రైతులకు సాగునీరు వచ్చే విధంగా పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తామని, ఈ వారంలో రైతులకు సాగునీరు అందించెందుకు కృషి చేస్తామని, ఎస్ఆర్ఎస్పి అధికారులు, వొడితల ప్రణవ్ ఫోన్ లో హామీ ఇచ్చారు. అధికారులు ఇచ్చిన హామీతో, రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ, హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా... పాడి ఉదయ్ నందన్ రెడ్డి జన్మదిన వేడుకలు





**వీణవంక, ఫిబ్రవరి 25 :** వీణవంక మండల కేంద్రంలో, యాప్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి జన్మదిన వేడుకలును, యాప్ టీవీ ఉద్యోగులు మరియు టూరిటో మహిళా ఉద్యోగులు, వీణవంక గ్రామస్తులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, ఉద్యోగులు మరియు స్థానికులు మాట్లాడుతూ, అన్నా అంటే నేనున్నానని, ఈ నియోజకవర్గంలోని ఐదు మండలాల పేద ప్రజలకు అండగా ఉంటూ, నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న పాడి ఉదయ్ నందన్ రెడ్డి నిండు నూరేళ్లు, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, యాప్ టీవీ మరియు టూరిటో ఉద్యోగులు తోపాటు, వీణవంక మండల కో-ఆప్షన్ ఎమ్ ఎ హమీద్, మాఖ్యల సమ్మిరెడ్డి, సింగిరెడ్డి సమ్మిరెడ్డి, వెనంపల్లి నారాయణ, అమృత ప్రభాకర్, మంతెన శ్రీధర్, సమీండ్ల బాబురావు, చిట్టి, వెంకన్న, వీణవంక గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మనిషి, మనిషిగా కాకుండా, మానవత్వం ఉన్న మనిషిగా, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలి...

**- టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)**



**జమ్మికుంట, ఫిబ్రవరి 25**
: శనివారం రోజున సాయంత్రం సుమారు 08:30 గంటలకు, తన వ్యక్తిగత పనుల పై కరీంనగర్ వెళ్లి వస్తుండగా, హుజురాబాద్ నుండి జమ్మికుంట ఇంటికి వెళ్తుండగా, రంగాపూర్ బస్టాండ్ సమీపంలో, చెల్పూర్ గ్రామానికి చెందిన కాసిడి మల్లా రెడ్డి అనే వ్యక్తి, ద్విచ్రవాహనం అతి వేగంగా ప్రక్కన వెళ్తున్న వాహనాల్ని ఓవర్ టేక్ చేస్తూ వెళ్తుండగా, గుర్తు తెలియని ద్విచక్రవాహనంకు ఢీ కొని, అక్కడికక్కడే పడి తలకు తీవ్ర గాయం అయి, రక్త స్రావం అవుతుంటే, అది గమనించిన వెంటనే తన కార్ నుండి దిగి, రోడ్డు మధ్యలో పడి తలకు తీవ్ర రక్త స్రావం అవుతున్న వ్యక్తిని రోడ్డు ప్రక్కకు ఎత్తుకెళ్లి పడుకోబెట్టారు. లేకుంటే వెనుక నుండి వేగంగా వస్తున్న ఇతర వాహనాలు అతని పై దూసుకెళ్లాదని తెలిపారు. అదే విధంగా, వారి కుటుంబ సభ్యులకు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలియజేసి, జమ్మికుంట కు చెందిన తన మిత్రులు వెను వెంటనే 108 వాహనానికి ఫోన్ చేయగా, 108 చేరుకుని ఘటన స్థలం నుండి దగ్గరుండి చికిత్స కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పంపించి మానవత్వాన్ని చాటున్నారు. కాసిడి మల్లా రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుకుందాం అని టిజిపిఎ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పిఎంకె ఫౌండేషన్



**జమ్మికుంట, ఫిబ్రవరి 25**
: జమ్మికుంట మండలం, కోరపల్లి గ్రామానికి చెందిన ఏం.డి. ముస్తఫా, శనివారం రోజున అనారోగ్యంతో చనిపోగా, విషయం తెలుసుకున్న పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్, మృతుని కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో, ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, తాటిగంటి వీరస్వామి, మొగిలిపాక లక్ష్మణ్ గౌడ్, గండి యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

# మూడు రోజుల జాతర..!

**-కనీస వసతులు లేక నరక "యాతన" -అన్ని తామై నడిపించిన "ఆపద్బాంధవులు"**

**-అభాసు పాలైన జాతర నిర్వహణ కమిటీ -అన్నా రెడ్డికి అనూహ్యంగా పెరిగిన సానుభూతి**

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 25,:**కొండంత రాగం తీసి, ఏదో.. పాట పాడినట్టుంది జాతర నిర్వాణ కమిటీ తీరు..? మండలంలో విమర్శలకు గురి అయింది, మొగుళ్లపల్లి మండలం ములకలపల్లిబిమొగుళ్ళపల్లి గ్రామాల మధ్య జరిగే సమ్మక్క సారలమ్మ జాతర గత 45 ఏళ్ల నుండి నిర్విరామంగా రెండు గ్రామాల పుర ప్రముఖుల సన్నిహిత సంబంధాలతో ఎంతో అన్యోన్యంగా సాగేది.. రాజకీయ పార్టీలు ఎన్ని ఉన్నా పదవి ఉన్నా లేకున్నా దైవ కార్యక్రమములో రెండు గ్రామాలకు సంబంధించిన వ్యక్తులు జాతర నిర్వహణ కమిటీగా ఏర్పడి డైరెక్టర్లుగా సభ్యత్వం తీసుకొని సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా కృషి చేసే పద్ధతి ఆనవాయితీగా వస్తుంది.. కానీ నాలుగు దశాబ్దాల తర్వాత.. ఈ ఆనవాయితిని కాదని సమ్మక్క సారలమ్మ ను జాతర కార్యక్రమాన్ని రాజకీయరంగు పులిమారు "దుడ్డు' ఉన్న వారిదే "బర్రె" అన్న చందంగా అధికారం ఉన్నవారికి జాతర నిర్వహించే హక్కు అన్నట్లుగా గత 15 రోజుల నుండి రెండు గ్రామాల మధ్య తర్జనభర్జనల తర్వాత పాత పద్ధతి కి పాతరేసి కొత్త పద్ధతి లో జాతర నిర్వహణకు శ్రీకారం చుట్టారు.. ఈ క్రమంలో జాతర సక్రమంగా సాగేనా..? అని విమర్శలు కూడా వ్యక్తమయ్యాయి, ఎట్టకేలకు ఒక కొత్త జాతర కమిటీని ఏర్పాటు చేసుకొని జాతర నిర్వహణకు శ్రీకారం చుట్టారు..? "మూడు రోజుల బాగోతానికి మూతి మీసాలు గీక్కున్నట్టు"మూడు రోజుల జాతర నిర్వహణకు ముప్పు తిప్పలు పడ్డారు, ఫలితంగా జాతర అంగరంగ వైభవంగా జరిగిందా అంటే..? అది లేదు అనే విమర్శలు వ్యక్తం అయ్యాయి జాతర కమిటీ నిర్వాహకులు భక్తులకు చేసే ఏర్పాట్ల లోపాల వల్ల నరకయాతన అనుభవించాల్సిన దుస్థితి నెలకొంది. ముఖ్యంగా సమ్మక్క అరంగేట్రం సమయంలో చిమ్మ చీకటిలో గద్దెకు రావలసిన దుస్థితి నెలకొంది కనీసం ఒక "దివిటీ" కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితి భక్తులు స్నానాల ఘట్టాల వద్ద బహిర్భూమికి వెళ్లే స్థలాలలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో.. భక్తులు నానా ఇబ్బందులకు గురి అయ్యారు ఎవరికి చెప్పాలో తెలియని దుస్థితి నెలకొంది, జాతర సమయంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంలో చూపించిన శ్రద్ధ జాతరలో భక్తులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని భక్తులు ఆవేదన చెందారని ప్రజలలో గుసగుస మొదలయ్యింది, ములకలపల్లి గ్రామం నుండి వరాల కుండలు తెచ్చే క్రమంలో రెండు గ్రామాల మధ్య గొడవకు దారి తీసే పరిస్థితులు ఉన్నాయన్న సమాచారంతో మొగుళ్ళపల్లి ఎస్సై వ్యూహాత్మకంగా వ్యవహరించి



చిట్యాల రేగొండ టేకుమట్ల ఎస్సై ల సహకారంతో రోప్ పార్టీతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టారు రెండవ రోజు లక్షలాదిమంది భక్తులు తరలిరావడంతో ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారిని సమన్వయం చేయడంలో మొగుళ్ళపల్లి ఎస్సై తీగల మాధవ్ గౌడ్ తో పాటు మొగుళ్ళపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కల్లపల్లి రాజు మొగుళ్ళపల్లి పాత్రికేయుడు నిమ్మల సారయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ రఫీ ఎంతో శ్రమ పడ్డారు, ఒకానొక దశలో అన్న పానీయాలు మాని సేవ చేయడంలో నిమగ్నమయ్యారు, జాతర కమిటీ నిర్వాహకులు చేయవలసిన పనులన్నీ సామాజిక స్ఫృహతో సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయుటకు వీరు కృషి చేయడంతో సమ్మక్క సారలమ్మ జాతర సజావుగా సాగిందని మొగుళ్లపల్లి మండల ప్రజలు వీరిని అభినందించారు, ఆకలి నిద్ర అలసట అనువనున దహించి వేస్తున్న ఎస్సై మాధవ్ ఆర్ఐ సురేందర్ రెడ్డి రిపోర్టర్ నిమ్మల సారయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కల్లపల్లి రాజు మహ్మద్ రఫీ జాతర సక్సెస్ కు ప్రధాన భూమిక పోషించారు. గతంలో లేని విధంగా జాతరకు జనాలు తరలి రావడంతో. వారికి సేవ చేసే భాగ్యంను కొంతమంది దూరం చేసుకోగా మొగుళ్లపల్లి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ధర్మారావు భక్తులకు మంచినీటి వసతిని కల్పించి ప్రజలకు సేవ చేశారు, జాతరలో విద్యుత్తు అంతరాయం కలగకుండా స్థానిక ఏయి ప్రమోద్ స్థానిక లైన్మెన్ రఘు సిబ్బంది శ్రమించారు, జాతర నిర్వహణ అనంతరం ఎండోమెంట్ అధికారులు హుండీలను స్థానిక పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు, గతంలో పోలిస్తే ఈసారి జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరలో జాతర నూతన కమిటీ అనుభవ రాహిత్యం వల్ల భక్తులకు కనీస వసతులు ఏర్పా చేయలేక పోయిందని మొగుళ్లపల్లి మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు దీంతో గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ కమిటీ చైర్మన్గా చేస్తున్న ములకలపల్లి గ్రామానికి చెందిన చదువు అన్నారెడ్డి పై ప్రజల్లో సానుభూతి వ్యక్తం అయింది, ఈ సందర్భంగా ఎస్సై మాధవ్ గౌడ్ మాట్లాడుతూ.. సమ్మక్క సారలమ్మ జాతర ప్రశాంతంగా ముగిసింది ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్క ప్రజాప్రతినిధులకు గ్రామస్తులకు భక్తులకు పాత్రికేయులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు,

# జి.ఒ 317 సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు పట్ల హర్షం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25,** : జి.ఒ 317 ద్వారా అమలు జరిపిన ఉద్యోగుల విభజనలో ఏర్పడిన సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారాలను సిఫారసు చేయటం కోసం జి.ఒ 292 ద్వారా వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ అధ్యక్షతన, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లను సభ్యులుగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయటాన్ని ఏ.ఐ.టీ.యూ.సీ అనుబంధ మెడికల్ కాంట్రాక్టు యూనియన్ కరీంనగర్ జిల్లా శాఖ మాజీ అధ్యక్షుడు సౌదమల్ల సన్నీ ఎడ్వర్డ్ స్వాగతించారు.రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 అమలులో భాగంగా ఉద్యోగుల శాశ్వత కెటాయింపు కోసం గత ప్రభుత్వం 2021 డిసెంబర్ 6 న జి.ఒ 317 ద్వారా ఏకపక్షంగా విడుదల చేసిన మార్గదర్శకాల కారణంగా పలువురు ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని క్యాడర్ లో జూనియర్ అయినందుకే స్వంత జిల్లాలను వదిలి పరాయి జిల్లాకు కెటాయించబడ్డారని భార్యా భర్తలను వేర్వేరు జిల్లాలకు కేటాయించారు. పూర్వపు సర్వీసును వదులుకుని అంతర్జిల్లా బదిలీ ద్వారా వచ్చిన భార్యా భర్తలు కూడా తిరిగి వేరు చేయబడ్డారని నిబంధనల ప్రకారం భార్యా, భర్తలను ఒకే జిల్లాకు బదిలీ చేయాల్సి ఉండగా 19 జిల్లాల్లో అనుమతించి 13 జిల్లాలను బ్లాక్ చేయడం విచారకరమన్నారు.స్థానికత కోల్పోయిన ఉద్యోగులకు, విడిపోయిన భార్యా,భర్తలకు న్యాయం చేయాలని కోరుతూ గత రెండు సంవత్సరాలుగా వివిధ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తిని గత ప్రభుత్వం పెడచెవిన పెట్టి పోరాటాలను నిరంకుశంగా అణచివేసిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జి.ఒ 317 ద్వారా ఉత్పన్నమైన సమస్యలను పరిష్కారం చేస్తామని మానిఫెస్టోలో పేర్కొని. ఆ మేరకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయటం ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి**



**జమ్మికుంట, ఫిబ్రవరి 25 :** జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని, గ్రామాల నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రోజున, జమ్మికుంట మండలంలోని, విలాసాగర్ గ్రామానికి చెందిన పలువురు ఇసుక ట్రాక్టర్ యజమానులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి, వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా, సిఐ మాట్లాడుతూ, అక్రమంగా ఇసుక తరలిస్తూ, అడ్డుకుంటున్న పోలీస్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన విలాసాగర్ గ్రామానికి చెందిన కొలిపాక శ్రీనివాస్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు, సీఐ తెలిపారు. మానేరు పరివాహక ప్రాంతం నుండి అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇందులో ఎవరికి ఎలాంటి మినహాయింపు లేదని, చట్టం దృష్టిలో అందరూ సమానమే అని ఆయన తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే, ఆ వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు, వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, గతంలో క్రిమినల్ కేసు నమోదు ఉన్న వ్యక్తుల పై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఆయన ఈ సందర్భంగా అక్రమ ఇసుక రవాణా దారులను హెచ్చరించారు. ఇసుక కావాల్సిన వారు ప్రభుత్వ నిబంధనల మేరకు మీ సేవలో డబ్బులు చెల్లించి ఇసుక రీచ్ ల నుండి తెప్పించుకోవాలని, అక్రమ ఇసుక రవాణాలను ప్రోత్సహించవద్దని ఆయన మండల ప్రజలకు తెలిపారు.

# ఘనంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**కన్నుల పండుగగా స్వామి వారి రథోత్సవం - బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి**





**ధర్మపురి/వెల్గటూర్,ఫిబ్రవరి25**
:మండలంలోని స్తంభంపెల్లి గ్రామంలోనీ శ్రీ వెంకటేశ్వర స్వామీ వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
ముత్యాల పోచమ్మ,నల్ల పోచమ్మ అమ్మవార్లను దర్శించుకున్న ప్రభుత్వ విప్
బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ,నల్ల పోచమ్మ అమ్మవార్ల రథోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్,ఉపాధ్యక్షుడు నర్సగౌడ్ తదితరులు పాల్గొన్నారు